**సహోదరులు ఎల్డర్ ఏలియా గారు (ఖమ్మం) నాకు వ్రాసిన లెటర్ ఇది:**

Shalom Brother Kusuma  పస్కా వారం మొదటి నెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు పస్కా వారం అవుతుంది నిర్గమ 12:18, మీరు ఒక్క విశ్రాంతి ఉంది అన్నారు ఒక్క విశ్రాంతి కాదు 15వ తేదీ పస్కా మొదటి విశ్రాంతి 21వ తేదీ మస్కా చివరి విశ్రాంతి ఈ రెండు విశ్రాంతి దినములు పస్కా వారంలో ఉన్నవి 15వ తేదీ మొదటి విశ్రాంతి దినము నుండి పులియని రొట్టెల పండుగ జరుగును పులియని రొట్టె అనగా కొత్త పంట లో నుండి కోసిన ధాన్యముతో పులిరోట్ల పండుగ మస్కా పండుగ 15వ తేదీ మొదటి విశ్రాంతి దినము మరుదినమున అనగా 16వ తేదీ నుండి కొత్త పంటతో మొదటి పనను అల్లాడించి 16వ తేదీ నుండి ఏడు వారములు లెక్కించి పెంతుకోస్తు పండగను జరిగించవలనని యావే ఆజ్ఞ లేవీ కాండము 23:15-16, యావే ఆజ్ఞను అనుసరించి లెక్కించిన యెడల మూడవ నెల ఆరవ తేదీ పెంతుకోస్తు పండగ ఇది యూదుల ఆచారము కాదు రెబ్బీల ఆచారము అసలే కాదు అని మీరు గ్రహించ వలసి ఉన్నది ఏ విధంగా మీకు ఎన్నిసార్లు చెప్పినా అబద్ధపు ఆదివారంనే రాస్తున్నారు ఎన్నిసార్లు వ్యక్తిగతంగా ఈ విషయంలో మీరు మాట్లాడాలని చాలాసార్లు మీకు చెప్పటం జరిగినది కానీ మీరు ప్రతిసారి పెడ చెవిన పెడుతూ వస్తున్నారు మీరు ఇకనుండి ఈ అబద్ధపు వ్రాతలు వ్రాయవద్దు ఒకవేళ మీరు వ్రాయాలి అనుకుంటే ముందు నిజమేంటో తేల్చుకోవాలి అలాకాకుండా మీరు ఎన్నిసార్లు రాసిన ఏమి వ్రాసిన అది ఖచ్చితంగా తప్పుడు రాతలు గా భావించబడును.

## My Reply To Respected and Elder Eliya garu....

అయ్యా! మీరు వ్రాసింది అంతా చదివాను, మీ బుక్ కూడా చదివాను. మీరంతా మేధావులని మీలాంటి మేధావులు యావె సమాజంలోనే కాదు ఈ పేరు పెట్టుకోలేని సమాజం వారు సహితం మీరు చేస్తున్న తప్పు వారు కూడా చేస్తున్నారు.  అసలు విషయం ఏమిటంటే, ఒక సమస్యకి పరిష్కారం ఎన్ని సంవత్సరాలు పడుతుంది? నేను రెండు బోధలు పరిశీలించాను గనుకే ఏది నిజమో ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. యెలోహీమ్ సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు అనే సంగతి ముందు మీరు గ్రహించాలి.

Isaac E Kusuma

సీవాన్ 6 అనేది నూటికి నూరు శాతం తప్పు అని తెలుసుకున్నాకే ఇక మీతో ఈ విషయం గురించి మాట్లాడటం వేస్ట్ అనుకుని మాట్లాడటం మానేసాను.

ఎందుకు తప్పు అంటే, సంఘ చరిత్ర చూసిన, హెబ్రీ బైబిల్ ప్రకారం చూసినా ఇది యూదుల రబ్బీలలో పరిసయ్యులు పెట్టిన సిద్ధాంతమే గాని బైబిలు చెపుతున్న సిద్ధాంతం కాదు అని తెలుస్తుంది. పస్కా వారంలో 14వ తేదీ పస్కా అయితే 15వ తేదీ పులియని రొట్టెల పండుగ దీనిని **"కోదేష్ మిక్రా"** అనగా **"పరిశుద్ధ సమాజపు దినము"** అని చెప్పబడినది. అలాగే 21వ తేదే పస్కా ఆఖరి దినమును కూడా **"కోదేష్ మిక్రా"** అనగ **"పరిశుద్ధ సమాజపు దినము"** అని చెప్పబడినది. మధ్యలో వచ్చే షబ్బాతుని **"షబ్బాత్"** అని వ్రాయబడినది. ఇది మీరు ఖచ్చితంగా ఒప్పుకోవలసిన సత్యం. ముందు మీరు హెబ్రీ బైబిలు రిఫర్ చేసి మాట్లాడండి.

**పస్కా మరియు పులియని రొట్టెల పండుగ మొత్తం 8 రోజులు ఈ వారములో ఒకే ఒక్క విశ్రాంతిదినం ఉంది అదే వారపు విశ్రాంతి దినం: 15వ దినము 21వ దినము కేవలం పరిశుద్ధ సమాజపు దినములు మాత్రమే విశ్రాంతి దినములు కావు. లేవీయ 23:7,8 వచనములు**

| నీసాన్ 14 | నీసాన్ 15 | నీసాన్ 16 | నీసాన్ 17 | నీసాన్ 18 | నీసాన్ 19 | నీసాన్ 20 | నీసాన్ 21 |
|---|---|---|---|---|---|---|---|
| బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం |
| పస్కా | పు.రొ.ప 1 | పు.రొ.ప 2 | పు.రొ.ప 3 | పు.రొ.ప 4 | పు.రొ.ప 5 | పు.రొ.ప 6 | పు.రొ.ప 7 |
| | ఖోదేష్ మిక్రా | | షబ్బాత్ | | | | ఖోదేష్ మిక్రా |
| | పరిశుద్ధ సంఘపు దినము | | విశ్రాంతి దినము | | | | పరిశుద్ధ సంఘపు దినము |
| | విశ్రాంతి దినము కాదు | | ఇది 100% విశ్రాంతి దినము | | | | విశ్రాంతి దినము కాదు |

Isaac E. Kusuma

ఇక మీకొక విషయం కూడా గుర్తు చేస్తాను, అది కూడా చూడండి:  అదే లేవీయకాండము 23వ అధ్యాయములో పర్ణశాలల పండుగ గురించి ఉంది. అది కూడా 8 రోజుల పండుగ. ఆ పండుగలో మొదటి దినము అనగా **15వ రోజు విశ్రాంతిదినము** అని వుంది, **22వ రోజు విశ్రాంతిదినము అని ఉంది. మధ్యలో వారపు విశ్రాంతి దినము వస్తుంది. అంటే అక్కడ ఆ వారములో 3 విశ్రాంతి దినములు ఉన్నాయి.** కాని పస్కా వారములో ఒక్క వారపు విశ్రాంతిదినము మాత్రమే ఉంది. ఇది హెబ్రీ బైబిల్లో రికార్డ్ చేయబడిఉంది. ఎందుకంటే యెలోహీమ్ గలిబిలికి/గందరగోళమునకు కారకుడు కాడు లేదా సంధిగ్దానికి కారకుడు కాడు గనుక: **పర్ణశాలల పండుగ మరియు అంత్యదినము కలిసి మొత్తం 8 రోజులు  ఈ వారములో మూడు విశ్రాంతిదినములు ఉన్నాయి. 15వ దినము 22వ దినము కూడా షబ్బాతులు అని చెప్పబడినవి. లేవీయ 23:39 వచనము**

| ఏతనీమ్ 15 | ఏతనీమ్ 16 | ఏతనీమ్ 17 | ఏతనీమ్ 18 | ఏతనీమ్ 19 | ఏతనీమ్ 20 | ఏతనీమ్ 21 | ఏతనీమ్ 22 |
|---|---|---|---|---|---|---|---|
| ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
| పర్ణశాలల పండుగ 1 | పర్ణశాలల పండుగ 2 | పర్ణశాలల పండుగ 3 | పర్ణశాలల పండుగ 4 | పర్ణశాలల పండుగ 5 | పర్ణశాలల పండుగ 6 | పర్ణశాలల పండుగ 7 | పర్ణశాలల పండుగ 8 |
| ఖోదేష్ మిఖ్రా | | | | | | షబ్బాత్ | ఖోదేష్ మిఖ్రా |
| పరిశుద్ధ సంఘపు దినము | | | | | | విశ్రాంతి దినము | పరిశుద్ధ సంఘపు దినము |
| ఇది షబ్బాతు విశ్రాంతిదినము | | | | | | ఇది వారపు విశ్రాంతిదినము | ఇది షబ్బాతు విశ్రాంతిదినము |

Isaac E. Kusuma

నేను ఈ సత్యాలు నేర్చుకునే సమయంలో గుడ్డిగా "యావె సమాజం" వారిని నమ్మి కొన్ని పొరపాట్లు చెసాను. అవి నేను దిద్దుకోవడానికి చాలా ప్రయాసపడవలసి వచ్చింది.

అసలు పెంతెకోస్తు అనేపదము గ్రీకు పదము. ఇంకొక విషయం "కోదేష్ మిక్రా" అనగా "పరిశుద్ధ సమాజపు దినము" అనే దానిని ఎలా దేనికి ఉపయోగిస్తారో అది కూడా మీరు తెలుసుకోవాలి. దానికి ఉదాహరణ చెపుతాను చూడండి:

జనరల్ గా మనం ఒక మీటింగు పెట్టుకుంటుంటే దానిని "కోదేష్ మిక్రా" అనగా "పరిశుద్ధ సమాజపు దినము" అని అంటాము. కాని దానికి ఒక పేరు ఉంటుంది. అది జన్మదినం కావొచ్చు లేదా ఒక కృతజ్ఞత కూడిక కావచ్చును. దానిని కూడా "కోదేష్ మిక్రా" అంటారు. అలాగే పస్కాలోని 15వ దినము + 21వ దినము పరిశుద్ధులు కూడుకునే ఒక దినము. కాని అవి షబ్బాతులు కావు.

బైబిలు ఎప్పుడు రెండు సిద్ధాంతాలను సత్యము అని ఋజువు చెయ్యదు. రెంటిని రైట్ అని ఒప్పుకోదు. ఒకటి సత్యము అయితే రెండవది పక్కా అబద్ధం. గనుక సీవాన్ 6 అనేది పక్కా అబద్ధం అని నాకు ఋజువు అయినది గనుక దానిని నేను తప్పు అని 100% ఖండిస్తున్నాను.

ఖోదేష్ మిక్రా = షబ్బత్ కాదు రెండూ "పవిత్రమైన రోజులు" కాని అర్థం, సమయం, ఉద్దేశం వేరు. ఖోదేష్ మిక్రా అర్థం: "పవిత్ర సమావేశం" లేదా "పవిత్ర ప్రకటన" ఎప్పుడు: సంవత్సరంలో 7 పండుగలు + ప్రతి నెల మొదటి రోజు ఆధారం: లేవీ 23:2 - "ఇవి యావె యొక్క నియామక కాలములు, మీరు ప్రకటించవలసిన ఖోదేష్ మిక్రాలు" పరిశుద్ధ సమాజపు దినములు మాత్రమే:

షబ్బత్ కూడా ఒక ఖోదేష్ మిక్రాయే లేవీ 23:3 చూడండి: ఆరు దినములు పని చేయవలెను, 7వ దినము విశ్రాంతి దినము, ఖోదేష్ మిక్రా. దానిలో ఏ పని చేయకూడదు. కాబట్టి: <u>ప్రతి షబ్బత్ ఒక ఖోదేష్ మిక్రా కాని ప్రతి ఖోదేష్ మిక్రా ఒక షబ్బత్ కాదు</u>

Isaac E. Kusuma

ఉదాహరణ:  పెసఖ్, యోమ్ కిప్పూర్, - ఇవి ఖోదేష్ మిఖ్రాలు. కాని ఇవి ఎప్పుడూ షబ్బత్ రోజున రావు. వారంలో ఏ రోజునైనా రావచ్చు. గనుక అవి విశ్రాంతి దినములు కావు.

అన్ని పండుగలకు తేదీలు చెప్పిన యెలోహీమ్ అయిన యాహె లెక్కించుకొమని చెపితే మీరు ఎవరండీ సీవాన్ 6 అని చెప్పడానికి? కాబట్టి "సీవాన్ 6" అనేది మనుషుల లెక్క. 50వ దినము" అనేది యాహె ఆజ్ఞ.

సీవాన్ 6 అని యాహె లేవీ 23 లో నేరుగా చెప్పలేదు. అయితే బైబిల్ లో ఏమని ఉంది? లేవీ 23:15-16  మీరు షబ్బత్ మరుసటి దినము నుండి... 7 షబ్బతులు లెక్కించవలెను. 7వ షబ్బతు మరుసటి దినము వరకు 50 దినములు లెక్కించవలెను. అప్పుడు యాహెకు క్రొత్త నైవేద్యము అర్పింపవలెను. యాహె ఇచ్చింది 50వ దినము + షబ్బత్ తర్వాతి రోజు నుండి లెక్కించు అనే ఆజ్ఞ.

తేదీ సీవాన్ 6 అనేది తర్వాత యూదుల క్యాలెండర్ ప్రకారం ఫిక్స్ చేసారు.సీవాన్ 6 ఎలా వచ్చింది? తోరా: ఖచ్చితమైన తేదీ ఇవ్వలేదు. ఒమెర్ నుండి 50 రోజులు లెక్కించు అని మాత్రమే చెప్పింది. రబ్బీల సంప్రదాయం: ఇశ్రాయేలు సీనాయి కొండకు చేరినది 3వ నెల 1వ రోజు - నిర్గమ 19:1 అక్కడ నుండి లెక్కిస్తే 3వ నెల 6వ రోజు = సీవాన్ 6 న తోరా ఇవ్వబడింది అని వాళ్ళు నిర్ణయించారు. కాబట్టి సీవాన్ 6 అనేది మనుషుల లెక్క. 50వ దినము" అనేది యాహె ఆజ్ఞ.   కొందరు పెసఖ్ తర్వాతి ఆదివారం నుండి 50 రోజులు లెక్కిస్తారు. కొందరు ఫిక్స్ డేట్ సీవాన్ 6 జరుపుతారు. సీవాన్ 6: అది ఎప్పుడు వస్తుందో మనుషులు క్యాలెండర్ ప్రకారం నిర్ణయించారు.

యాహె లేవీ 23:15-16 లో ఫిక్స్ డేట్ ఇవ్వలేదు. **"షబ్బత్ మరుసటి రోజు నుండి 50 రోజులు లెక్కించు"** అని మాత్రమే చెప్పాడు.

Isaac E. Kusuma

పరిసయ్యులు / రబ్బీల సంప్రదాయం ప్రకారం:"షబ్బత్" = పెసఖ్ పండుగలో వచ్చే మొదటి రోజు అని అర్థం తీసుకున్నారు. అది ఎప్పుడూ నిసాన్ 15. నిసాన్ 16 నుండి 50 రోజులు లెక్కిస్తే అది ఎప్పుడూ సీవాన్ 6 కి వస్తుంది.కాబట్టి వాళ్ళు క్యాలెండర్ లో సీవాన్ 6 ని ఫిక్స్ చేసారు. దీనికి ఆధారం:

**తాల్మూద్, మిష్నా** - ఇవి క్రీ.శ. 200 సంవత్సరాల తర్వాత వ్రాయబడ్డాయి. సీవాన్ 6 అనేది పరిసయ్యుల సంప్రదాయం.  యావె స్వయంగా సీవాన్ 6 అని చెప్పలేదు.

అపోస్తలుడైన సౌలు కాలంలోని సద్దూకయ్యులు + కుమ్రాన్ సమాజం వాళ్ళు:"షబ్బత్" = వారపు షబ్బత్ అని అర్థం తీసుకున్నారు. అంటే ప్రతి శనివారం. పెసఖ్ తర్వాత వచ్చే మొదటి ఆదివారం నుండి 50 రోజులు లెక్కిస్తారు.అందుకే వాళ్ళకు షావూవోత్ ఎప్పుడూ ఆదివారమే వస్తుంది. ఫిక్స్ డేట్ ఉండదు.

Isaac E.Kusuma

**పరిసయ్యుల సంప్రదాయం ప్రకారం:** "షబ్బత్" = నిసాన్ 15 - పెసఖ్ మొదటి రోజులెక్క మొదలు = నిసాన్ 16 రోజుల తర్వాత = ఎప్పుడూ సీవాన్ 6అందుకే ఈరోజు యూదుల క్యాలెండర్ లో షావూవోత్ = సీవాన్ 6 ఫిక్స్ డేట్. గమనిక: ఇవన్నీ క్రీ.శ. 200 - 500 మధ్య వ్రాయబడ్డాయి. బైబిల్ కాలంలో ఇలా ఫిక్స్ డేట్ లేదు. బైబిల్ లో "50వ రోజు" అనే ఉంది - లేవీ 23:15

**యెరూషలేం తాల్మూద్** - క్రీ.శ. 400యెరూషలేం తాల్మూద్, ఖగిగా 2:3 "మూడు ప్రధాన పండుగలు: పెసఖ్, షావూవోత్, సుక్కోత్. షావూవోత్ సీవాన్ 6 న ఆచరించాలి."

**బాబిలోనియన్ తాల్మూద్** - క్రీ.శ. 500 బాబిలోనియన్ తాల్మూద్, మెగిల్లా 15 "తోరా ఇవ్వబడింది సీవాన్ 6 న. అందుకే మనం ఆ రోజు షావూవోత్ జరుపుకుంటాము."బాబిలోనియన్ తాల్మూద్, బెరాఖోత్ 35అ "ఇశ్రాయేలు సీనాయి చేరినది

3వ నెల 1వ రోజు - నిర్గమ 19:1. అక్కడ 3 రోజులు సిద్ధపడి, 3వ నెల 6వ రోజు న తోరా పొందారు."అంటే సీవాన్ = 3వ నెల. కాబట్టి సీవాన్ 6 = తోరా ఇచ్చిన రోజు = షావువోత్బాబిలోనియన్ తాల్మూద్, పెసఖిమ్ 68బ్ "షావూవోత్ కు సంబంధించిన లెక్క అంతా నిసాన్ 16 నుండి మొదలు. అది సీవాన్ 6 కి వస్తుంది."

**మిష్నా ంఇష్నహ్** - క్రీ.శ. 200మిష్నా, మెనాఖోత్ 10:3 "అన్ని దేశాల నుండి ఒమెర్ నైవేద్యాన్ని తెస్తారు... కాని షావూవోత్ నైవేద్యం సీవాన్ 6 న మాత్రమే తెస్తారు."మిష్నా, పెసఖిమ్ 10:1 "ఎరుబ్ పెసఖ్ రోజు 14వ రోజు సాయంత్రం... సీవాన్ 6 న షావూవోత్ వస్తుంది "ఇక్కడ పరిసయ్యులు నిసాన్ 16 నుండి 50 రోజులు లెక్కించి సీవాన్ 6 ఫిక్స్ చేసారు అని రాసుంది.

సహోదరులు ఏలియా గార్కి నా ఫైనల్ మాట: అయ్యా! మీ పెద్దరికాన్ని గౌరవిస్తున్నాను కాని విశ్వాసవిషయములో మోమాటము, ముఖస్తుతి నాకు చేత కాదు గనుక నేను చెప్పాలనుకున్నది చెప్పాను. చారిత్రిక ఆదారాలు కూడా చూపెట్టాను. మీరు ఆ అబద్ధాన్ని వదిలి రాలేకపోతే అది నాకు సంబంధం లేని విషయం.

పస్కా మరియు పులియని రొట్టెల పండుగ మొత్తం 8 రోజులు ఈ వారములో ఒకే ఒక్క విశ్రాంతిదినం ఉంది అదే వారపు విశ్రాంతి దినం: 15వ దినము 21వ దినము కేవలం పరిశుద్ద సమాజపు దినములు మాత్రమే విశ్రాంతి దినములు కావు. లేవీయ 23:7,8 వచనములు

Isaac E. Kusuma

| ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం |
|---|---|---|---|---|---|---|
| | | | **నీసాన్ 14**<br>**పస్కా**<br>**పండుగ** | **నీసాన్ 15**<br>**ఖోదేష్ మిక్రా**<br>**పరిశుద్ధ**<br>**సంఘపు దినము** | నీసాన్ 16 | **నీసాన్ 17**<br>**షబ్బాత్**<br>**విశ్రాంతి**<br>**దినము** |
| **నీసాన్ 18**<br>**పనను**<br>**అల్లాడించు**<br>**దినము**<br>**1** | నీసాన్ 19<br>**2** | నీసాన్ 20<br>**3** | **నీసాన్ 21**<br>**ఖోదేష్ మిక్రా**<br>**పరిశుద్ధ**<br>**సంఘపు దినము**<br>**4** | నీసాన్ 22<br>**5** | నీసాన్ 23<br>**6** | నీసాన్ 24<br>**వా.వి.ది-1**<br>**7** |
| నీసాన్ 25<br>**8** | నీసాన్ 26<br>**9** | నీసాన్ 27<br>**10** | నీసాన్ 28<br>**11** | నీసాన్ 29<br>**12** | నీసాన్ 30<br>**13** | జీఫ్ 1<br>**వా.వి.ది-2**<br>**14** |
| జీఫ్ 2<br>**15** | జీఫ్ 3<br>**16** | జీఫ్ 4<br>**17** | జీఫ్ 5<br>**18** | జీఫ్ 6<br>**19** | జీఫ్ 7<br>**20** | జీఫ్ 8<br>**వా.వి.ది-3**<br>**21** |
| జీఫ్ 9<br>**22** | జీఫ్ 10<br>**23** | జీఫ్ 11<br>**24** | జీఫ్ 12<br>**25** | జీఫ్ 13<br>**26** | జీఫ్ 14<br>**27** | జీఫ్ 15<br>**వా.వి.ది-4**<br>**28** |
| జీఫ్ 16<br>**29** | జీఫ్ 17<br>**30** | జీఫ్ 18<br>**31** | జీఫ్ 19<br>**32** | జీఫ్ 20<br>**33** | జీఫ్ 21<br>**34** | జీఫ్ 22<br>**వా.వి.ది-5**<br>**35** |
| జీఫ్ 23<br>**36** | జీఫ్ 24<br>**37** | జీఫ్ 25<br>**38** | జీఫ్ 26<br>**39** | జీఫ్ 27<br>**40** | జీఫ్ 28<br>**41** | జీఫ్ 29<br>**వా.వి.ది-6**<br>**42** |
| సీవాన్ 1<br>**43** | సీవాన్ 2<br>**44** | సీవాన్ 3<br>**45** | సీవాన్ 4<br>**46** | సీవాన్ 5<br>**47** | సీవాన్ 6<br>**48** | సీవాన్<br>**వా.వి.ది-7**<br>**49** |
| **సీవాన్ 8**<br>**పెంతెకోస్తు**<br>**పండుగ**<br>**50** | | | | | | |

Isaac E. Kusuma

**పర్ణశాలల పండుగ మరియు అంత్యదినము కలిసి మొత్తం 8 రోజులు ఈ వారములో మూడు విశ్రాంతిదినములు ఉన్నాయి. 15వ దినము 22వ దినము కూడా షబ్బాతులు అని చెప్పబడినవి. లేవీయ 23:39 వచనము**

| **ఏతనీమ్ 15** | **ఏతనీమ్ 16** | **ఏతనీమ్ 17** | **ఏతనీమ్ 18** | **ఏతనీమ్ 19** | **ఏతనీమ్ 20** | **ఏతనీమ్ 21** | **ఏతనీమ్ 22** |
|---|---|---|---|---|---|---|---|
| ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
| పర్ణశాలల పండుగ 1 | పర్ణశాలల పండుగ 2 | పర్ణశాలల పండుగ 3 | పర్ణశాలల పండుగ 4 | పర్ణశాలల పండుగ 5 | పర్ణశాలల పండుగ 6 | పర్ణశాలల పండుగ 7 | పర్ణశాలల పండుగ 8 |
| ఖోదేష్ మిక్రా | | | | | | షబ్బాత్ | ఖోదేష్ మిక్రా |
| పరిశుద్ధ సంఘపు దినము | | | | | | విశ్రాంతి దినము | పరిశుద్ధ సంఘపు దినము |
| ఇది షబ్బాతు విశ్రాంతిదినము | | | | | | ఇది వారపు విశ్రాంతిదినము | ఇది షబ్బాతు విశ్రాంతిదినము |

Isaac E. Kusuma

| ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం |
|---|---|---|---|---|---|---|
| | | | **నీసాన్ 14** | నీసాన్ 15 | నీసాన్ 16 | నీసాన్ 17 |
| నీసాన్ 18 | నీసాన్ 19 | నీసాన్ 20 | నీసాన్ 21 | నీసాన్ 22 | నీసాన్ 23 | నీసాన్ 24 |
| నీసాన్ 25 | నీసాన్ 26 | నీసాన్ 27 | నీసాన్ 28 | నీసాన్ 29 | నీసాన్ 30 | జీఫ్ 1 |
| జీఫ్ 2 | జీఫ్ 3 | జీఫ్ 4 | జీఫ్ 5 | జీఫ్ 6 | జీఫ్ 7 | జీఫ్ 8 |
| జీఫ్ 9 | జీఫ్ 10 | జీఫ్ 11 | జీఫ్ 12 | జీఫ్ 13 | జీఫ్ 14 | జీఫ్ 15 |
| జీఫ్ 16 | జీఫ్ 17 | జీఫ్ 18 | జీఫ్ 19 | జీఫ్ 20 | జీఫ్ 21 | జీఫ్ 22 |
| జీఫ్ 23 | జీఫ్ 24 | జీఫ్ 25 | జీఫ్ 26 | జీఫ్ 27 | జీఫ్ 28 | జీఫ్ 29 |
| సీవాన్ 1 | సీవాన్ 2 | సీవాన్ 3 | సీవాన్ 4 | సీవాన్ 5 | సీవాన్ 6 | సీవాన్ 7 |
| **సీవాన్ 8** | | | | | | |

**ఒకవేళ మీరు చేప్పేదే నిజం అయితే ఇలా చారిత్రిక ఆదారాలతో + హెబ్రీ బైబిల్ ఆదారాలతో + వాక్యాదారాలతో నిరూపించండి. వట్టి మాటలు దేనికి? ఉంటాను.**

**బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ 98493 85038**